పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 10.07.2014

కేంద్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. హార్టికల్చర్ యూనివర్సిటి మినహా మరేది తెలంగాణ కోసం కొత్తగా కేటాయించకపోవడాన్ని తప్పు పట్టారు. హార్టికల్చర్ యూనివర్సిటి అంశం కూడా రాష్ట్ర పునర్విభజన బిల్లులో పొందుపరిచిందేనని అంతకు మించి కేంద్రం కొత్తగా ఇచ్చింది ఏమి లేదని కేసిఆర్ అన్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి కేంద్రం నుంచి ఎంతో కోరామని, కాని కేంద్రం తెలంగాణకు బడ్జెట్‌లో న్యాయం చేయలేదని కేసిఆర్ విమర్శించారు. పునర్విభజన బిల్లులో పొందుపరిచిన అంశాలకు కేంద్రం కట్టుబడి వుందని మాటలు మాత్రమే చెప్పారు తప్ప, ఏ విషయంలో కూడా స్పష్టత ఇవ్వలేదన్నారు. మొత్తంగా కేంద్ర బడ్జెట్ నిరాశ కలిగించిందని చెప్పారు.

---------------------------------------------------------------